దివ్యాంగుల క్రీడలు ముగింపు

క్యారమ్స్ ఆడుతున్న దివ్యాంగులు

నీలగిరి, నవంబర్ 22 : మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. 18 నుంచి 54 ఏండ్ల వయస్సు గల దివ్యాంగులు వివిధ కేటగిరిల్లో క్యారమ్స్, చెస్, రన్నింగ్, వీల్ చైర్ వంటి ఆటల్లో పాల్గొన్నారు. విజేతలకు జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి బహుమతులు ప్రదానం చేశారు. ఇక్కడ ప్రతిభ చాటిన వారిని ఈనెల 25 నుంచి జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ అధికారి విమల, సీడీపీఓ హరిత, సిబ్బంది వెంకట్‌రెడ్డి, సునీత, నాగిరెడ్డి ఉన్నారు.

నేరుగా విత్తే పద్ధతి ద్వారా అధిక దిగుబడి : శ్రీనివాస్‌రావు

నీలాయిగూడెంలో వెదజల్లి సాగు చేసిన వరిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

త్రిపురారం, నవంబర్ 22 : నేరుగా విత్తే పద్ధతి ద్వారా అధిక లాభాలను పొందవచ్చని మండలంలోని కంపసాగర్ కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని నీలాయిగూడెం, సత్యనారాయణపురం గ్రామాల్లో శుక్రవారం నేరుగా విత్తిన వరి పొలాన్ని ఎస్‌బీఐ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ అర్పితతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పద్మావతి, చంద్రశేఖర్, శ్రీనివాస్, అజయ్, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

హెచ్ఎం సస్పెన్సన్ సరికాదు : టీపీయూఎస్

జడ్పీహెచ్ఎస్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి, నవంబర్ 22 : నారాయణపేట జిల్లా మాగనూరు జడ్పీహెచ్ఎస్ హెచ్ఎను సస్పెన్షన్ చేయడం సరికాదని టీపీయూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం భోజన విరామంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనానికి సరిపడా నిధులు కేటాయించకుండా హెచ్ఎను బాధ్యుడిని చేయడం సరైన పద్ధతి కాదన్నారు. టీచర్లు పాఠాలు చెప్పాలో వంటలు చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని మండి పడ్డారు. సస్పెన్షన్‌కు గురైన హెచ్ఎం, ఇన్చార్జి ఎంఈఓలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు సైదులు, అంజయ్య, జనార్దన్‌రెడ్డి, సరస్వతి, శ్రీధర్, శ్రీనునాయక్, బాబు, యాదయ్య, మధు, నరేందర్ పాల్గొన్నారు.

'మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి'

చిట్యాల : సమావేశంలో మాట్లాడుతున్న దేవదాస్

మాల్, నవంబర్ 22 : నల్లగొండలో నేడు నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వింజమూరి కృష్ణయ్య పిలుపునిచ్చారు. చింతపల్లి మండల పరిధిలోని ఘడియ గౌరారంలో శుక్రవారం సంఘం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షులుగా కొడిదూటి లక్ష్మణ్, కొడిదూటి జండయ్యను ఎన్నుకున్నారు. ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్ల శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు నల్ల కాశయ్య, కొడిదూటి శంకర్, ప్రచార కార్యదర్శి కొడిదూటి జంగయ్య, గ్యాద గాదయ్య ఉన్నారు.

చండూరు : మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కురుపాటి సుదర్శన్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

కట్టంగూర్ : నేడు నల్లగొండలో నిర్వహించే మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని సంఘం నాయకుడు గద్దపాటి దానయ్య అన్నారు. కట్టంగూర్‌లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో మర్రి రాజు, పులిగిల్ల అంజయ్య, ఎడ్ల పెదరాములు పాల్గొన్నారు.

చిట్యాల : ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నేడు నల్లగొండలో నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోకల దేవదాసు పిలుపునిచ్చారు. చిట్యాలలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బోడ స్వామి, వర్కాల గాలిబ్‌ల, జిట్ట చంద్రకాంత్ పాల్గొన్నారు.

ఏఎస్ఏ రాష్ట్ర కార్యదర్శిగా భగవాన్

కంబలి భగవాన్

మిర్యాలగూడటౌన్, నవంబర్ 22 : ఆక్యుపంచర్ సైన్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ భారత్ రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఆక్యుపంచర్ వైద్యుడు కంబలి భగవాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆక్యుపంచర్ వైద్య విధానాన్ని అందరికీ అందించేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ దవాఖానలో ప్రత్యేకంగా ఆక్యుపంచర్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

పుట్ట రాములు

దేశపాక కృష్ణ

కట్టంగూర్, నవంబర్ 22 : టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని శుక్రవారం నల్లగొండలో జరిగిన మహా సభలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుట్ట రాములు, ప్రధాన కార్యదర్శిగా దేశపాక కృష్ణ, ఉపాధ్యక్షులుగా యూవీ కనకదుర్గ, పోషం సైదులు, కోశాధికారిగా కోండ్ర నాగలక్ష్మి, మహిళా కమిటీ కన్వీనర్‌గా సౌజన్య, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా కక్కిరేణి శ్రీనివాసులు, మండల కార్యదర్శులుగా జె.మీనయ్య, పి. మాణిక్యం, ఎం. నాగేశ్వర్‌రావు, శైలజ, జగదీశ్‌తో పాటు జిల్లా మహాసభ ప్రతినిధులుగా తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

ADMS E-బైక్ బిజినెస్
E-బైక్‌తో కలిగే ఉపయోగాలు బిజినెస్ చేస్తూ ప్రతిరోజూ సంపాదించడం ఎలా?
అవగాహన కార్యక్రమం
తేది: 24-11-24, ఆదివారం
ఉ॥ 10.00 గంటలకు. వైష్ణవి గ్రాండ్, సాగర్ రోడ్ మిర్యాలగూడ.
Cont: 9030769178
మీ పేరు రిజిస్టర్ చేసుకోగలరు. భోజనం కలదు.

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ విభాగం
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | కొండమల్లేపల్లి : 9182777059

త్వరలో రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తాం

- మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- అధికారంలో ఉండి రైతులకు న్యాయం చేయలేకపోతున్నాం
- ఎమ్మెల్యేలు బీఎల్ఆర్, సామేల్, వీరేశం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పక్కన మంత్రి కోమటిరెడ్డి, ఎంపీలు రఘువీర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ఆర్, కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, నవంబర్ 22 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలో పేదలందరికి రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటి(దిశ) సమావేశం ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హాజరై మాట్లాడారు. దేశంలో అత్యధికంగా వరి సాగుచేస్తున్న రాష్ట్రం తెలంగాణే అన్నారు.

కేంద్రం నుంచి ఎంపీలు నిధులు తేవాలి : మంత్రి కోమటిరెడ్డి

కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చే భాధ్యత నల్లగొండ, భువనగిరి ఎంపీలు రఘువీర్‌రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డిలదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఎయిమ్స్ అభివృద్ధికి కేంద్ర మంత్రి, పీఎంలను కలిసి నిధులు తెచ్చినట్లు గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా 780 జిల్లాలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కుందూరు జైయవీర్ రెడ్డి, బాలూనాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్డీఏ పీడీ శేఖర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఎన్జీలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన మంత్రులు

రామగిరి : పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల(ఎన్జీ)లో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సౌజన్యంతో మంజూరు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను, కూలర్లను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభించారు.

కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

నల్లగొండ రూరల్ : మండలంలోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సందర్శించారు.

రైతులను ఆదుకోలేక పోతున్నాం

- ఎమ్మెల్యేలు బీఎల్ఆర్, సామేల్, వీరేశం

అధికారంలో ఉండి కూడా రైతులకు న్యాయం చేయలేక పోతున్నామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కోతల సమయంలో రైతులకు అండగా ఉండలేకపోవడం వల్ల గిట్టుబాటు ధర ఇవ్వలేకపోయామన్నారు. నెలా, 20 రోజుల కింద రైతులు ధాన్యంతో రోడ్లమీదకు వచ్చారని, మిల్లర్లు రైతుల నిస్సహాయతను క్యాష్ చేసుకొని తక్కువ ధరకే ధాన్యం కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్, ఎమ్మెల్యేలం కూడా రైతులను ఆదుకోలేకపోయామన్నారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఈ విషయంపై దృష్టి సారించాలని వ్యవసాయ మంత్రిని ఎమ్మెల్యే సామేల్ కోరారు. ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడే వ్యవసాయ, డీఆర్డీఏ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనిపిస్తున్నారని, మిగతా సమయాల్లో కనుమరుగవుతున్నారని ఎమ్మెల్యే సామేల్ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సెంటర్లల్లో కొన్న ధాన్యం మిల్లుల్లోకి తీసుకెళ్లిన తర్వాత కొర్రీలు పెట్టి రైతులకు కోతలు పెడుతున్నారని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి కృషి : ఈడీ వినోద్‌కుమార్

మొక్కలు నాటుతున్న ఈడీ వినోద్‌కుమార్

నల్లగొండ సిటీ, నవంబర్ 22 : ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని ఈడీ వినోద్‌కుమార్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోను శుక్రవారం ఆయన సందర్శించి మొక్క నాటారు. ఆయన వెంట ఆర్ఎం రాజశేఖర్, డిప్యూటీ ఆర్ఎం మాధవి, శివశంకర్, డీఎం శ్రీనాథ్, రమేశ్‌బాబు, రామ్మోహన్‌రెడ్డి, శ్రీహర్ష, సురేందర్, శ్రీనివాస్ ఉన్నారు.

ఆర్వీ టీవీఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

సిబ్బందికి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నీలగిరి, నవంబర్ 22 : జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల అర్వీ టీవీఎస్ షోరూమ్‌లో శుక్రవారం ప్రైవేటు వర్క్‌షాప్ ఓనర్ల మీట్ జరిగింది. ఈ సందర్భంగా వారికి టీవీఎస్ -6 వెహికల్స్ పై కంపెనీ వారు ట్రైనింగ్ ఇచ్చారు. అదే విధంగా రివర్ నిమ్స్ సహకారంతో వైద్య, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 200కు పైగా టూ వీలర్స్ మెకానిక్‌లకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. షోరూమ్ జీఎం ఎం.శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో షోరూం ఎండీ పి.చైతన్యరెడ్డి, డాక్టర్లు నవీన్, పాల్వాయి వెంకట్‌రెడ్డి, దీపక్, వీరారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కంపెనీ ప్రతినిధి ఇమ్రాన్, పీజీఎన్ ట్రైనర్ కె. అప్పల్ రాజు, మేనేజర్ అఖిల్, యాదగిరి పాల్గొన్నారు.

సర్వే డేటా ఏంట్రీ ప్రారంభం

డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న తాసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 22 : సమగ్ర కుటుంబ సర్వే వివరాలను స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆన్‌లైన్ ఎంట్రీని శుక్రవారం తాసీల్దార్ హరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 46 గ్రామ పంచాయితీల్లో మొత్తం 22,150 కుటుంబాల సర్వే పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. పది రోజుల్లో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆర్ఐ రామకృష్ణ, సత్యనారాయణ, ఎంపీఓ రమేశ్, జూనియర్ అస్టెంట్ పోచయ్య పాల్గొన్నారు.

చెకుముఖి పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి

నార్కట్‌పల్లి నవంబర్ 22 : జనవిజ్ఞాన వేదిక తెలంగాణ చెకుముఖి సైన్స్ సంబురాలు గత రెండ్రోజుల నుంచి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో చేతన పాఠశాల విద్యార్థులు ఆకవరం ధీరజ్, మహ్మద్ అసద్ బాబా, మద్ది మణికంఠ ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ పుచ్చయాల వెంకట్‌రెడ్డి విద్యార్థులను సన్మానించారు.

ఇందిరా మహిళా శక్తి సంబురాలు

మాడ్గులపల్లి : మాట్లాడుతున్న ఏపీఎం చంద్రశేఖర్

మాడ్గులపల్లి, నవంబర్ 22 : మండలంలోని గోపాలపురం గ్రామంలో శుక్రవారం ఇందిరా మహిళా శక్తి సంబురాలను ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణ బీమా పథకం, ప్రమాదబీమా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, యూనిఫామ్ తయారీ, డ్వాక్రా బజార్, బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటు వాటిపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీసీ స్వాగతిరావు, వీఓఏ సార్వతమ్మ, వీఓ అధ్యక్షురాలు సైదమ్మ, సభ్యులు పాల్గొన్నారు.

త్రిపురారం : మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఏపీఎం అశోక్‌కుమార్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి తెలంగాణ సంబురాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో 5వ సంఘబంధం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీసీ దేవ్‌సింగ్‌తోపాటు నాగమణి పాల్గొన్నారు.

ఎంజీయూ హాస్టల్ డిప్యూటీ డైరెక్టర్‌గా కల్యాణి పదవీకాలం పెంపు

రామగిరి, నవంబర్ 22 : ఎంజీయూ కృష్ణవేణి హాస్టల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కల్యాణి పదవీ కాలాన్ని పెంచడంతో పాటు వార్డెన్‌గా తెలుగు విభాగం అధ్యాపకురాలు అనిత కుమారిని నియమిస్తూ శుక్రవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. వీసీ ప్రొఫెసర్ హుస్సేన్ ఆదేశాల మేరకు వీరి నియమకం చేసినట్లు పేర్కొన్నారు. కాగా వీరిద్దరు ఏడాది పాటు ఆయా హోదాల్లో కొనసాగనున్నారు. వీరికి అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెద్దవూర, నవంబర్ 22 : మండల కేంద్ర సబ్ స్టేషన్‌లో మెయింటెన్స్ పనులు జరుగుతున్నందున నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఏఈ దాసయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దవూర, బట్టుగూడెం, కొత్తగూడెం, ముసలమ్మచెట్టు, పోతునూరు, పీఏం సంగారం, పిన్నపూర, సంగారం, ఎర్రకుంటతండా, ఈదులగూడెం, చింతపల్లి, చింతపల్లితండా, తెప్పలమడుగు, తుంగతుర్తి, లింగంపల్లి, నాయనివానికుంట తండా గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

గుర్రంపోడులో..

గుర్రంపోడు : మల్లేపల్లి 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు మండలంలోని పాల్వాయి, జూనూతుల, చేపూరు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

షేక్ సద్దాం (ఫైల్)

గుర్రంపోడ్, నవంబర్ 22 : కనగల్ మండల శివారులో గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన యువకుడు గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన షేక్ సద్దాం (24) తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. అతడిని పెంచిన నానమ్మ కూడా కాలం చేయగా.. కుటుంబ సభ్యులు కూడా ఎవరూ లేకపోవడంతో స్థానిక వైన్స్‌లో పనిచేస్తూ స్నేహితుల వద్దే ఉంటున్నాడు. ఇదిలా ఉండగా మిత్రుడి మరదలి పెండ్లి కోసం కొంతమంది స్నేహితులతో కలిసి సద్దాం గురువారం బైక్‌పై దర్వేశిపురం వెళ్లాడు. రాత్రి తిరుగు ప్రయాణంలో కనగల్ సమీపంలోకి రాగానే ట్రాక్టర్ ఢీ కొట్టడంతో సద్దాంకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్‌పై ఉన్న మరో వ్యక్తి బైరు మధుకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. కాగా సద్దాంకు ఇటీవల పెండ్లి నిశ్చయమైంది. ఎవరూ లేని అతడికి త్వరలో తోడు దొరుకుతుందని అనుకునే లోపే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం స్థానికులను కలచివేసింది.

స్కూటర్‌ను కారు ఢీకొని వ్యక్తి మృతి

మాల్, నవంబర్ 22 : మండలంలోని గోడకొండ్ల శివారులో శుక్రవారం స్కూటర్‌ను కారు ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాలు.. మర్రిగూడ మండలం తిర్గండ్లపల్లి గ్రామానికి చెందిన ఉడుతల అంజయ్య (68)హైదరాబాద్‌లో ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం స్వగ్రామం తిరుగండ్లపల్లికి బైక్‌పై బయల్దేరాడు. మార్గమధ్యంలో చాయ్ తాగడం కోసం చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల జలాశయం వద్దకు వెళ్తుండగా హైదరాబాద్ నుంచి మల్లేపల్లి వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో అంజయ్య తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఉడుతల రాజేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 22 : మండలంలోని జమ్మనకోట గ్రామ పరిధిలోని కృష్ణానదిలో తేలియాడుతూ శుక్రవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసుల వివరాలు.. సుమారు 50 ఏండ్లు గల మగ వ్యక్తి, నీలి రంగు గీతలు గల షర్టు, ఆరంజ్ కలర్ బనియన్, తెలుపురంగు పంచె కలిగి ఉన్నాడని తెలిపారు. మృతదేహం కాళ్లకు నీలిరంగు నైలాన్‌తాడు కట్టి ఉందన్నారు. వివరాలు తెలిసిన వారు పోలీస్ స్టేషన్ 87126 70199 నంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్ఐ వీరశేఖర్ సూచించారు.

యాసంగికి సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలి

- జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

హాలియా : డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్

హాలియా, నవంబర్ 22 : యాసంగి సీజన్‌లో రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ కుమార్ డీలర్లుకు సూచించారు. మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ డివిజన్ స్థాయి ఎరువుల డీలర్లతో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. డీఏపీ స్థానంలో నానో డీఏపీని ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఏ రవీందర్, మండల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

సూటి ఎరువులను వాడాలి : ఏఓ సరిత

అడవిదేవులపల్లి : రైతులు డీఏపీకి బదులుగా సూటి ఎరువులు, కాంప్లెక్స్ ఎరువులు, పీఎస్‌బీ(భాస్వరం కలిగించే బ్యాక్టీరియా)ను వాడాలని ఏఓ జి.సరిత అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం మండల ఫర్టిలైజర్ దూకాణాదారులతో సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, ఇతర రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

అయ్యప్ప మహా పడిపూజ

తిరుమలగిరి (సాగర్) : నేతాపురంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం, నవంబర్ 22 : మండల కేంద్రంలో కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఉదయం కలశాలతో మండల కేంద్రంలోని పురఃవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, గురుస్వాములు జాన్‌రెడ్డి, రాము, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మార్తి భరత్‌రెడ్డి, మల్లికార్జున్, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్) : మండలలోని నేతాపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ మొదటి భార్య మాధవి

నాభర్త నాకు కావాలి

- కాపురానికి తీసుకెళ్లకుంటే భిక్ష చేస్తా
- డీఈఓ మొదటి భార్య మాధవి

రామగిరి, నవంబర్ 22 : సంప్రదాయ బద్ధంగా పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న తన భర్త డీఈఓ బొల్లారం భిక్షపతి తనకు కావాలని ఆయన మొదటి భార్య మాధవి అన్నారు. పట్టణంలోన జడ్పీ అతిథి గృహంలో శుక్రవారం సాయంత్రం ఆమె ప్రజా సంఘాలు, ఐద్వా, మహిళా సంఘాల మద్దతుతో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను కోర్టులో సైతం అదే విషయం స్పష్టం చేశానని, గత 14 ఏండ్లుగా ఒంటరి పోరాటం చేస్తున్నానన్నారు. కోర్టులో కేసు ఉండగానే భిక్షపత